ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 15.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశం అంటే చైతన్యవంతమైన భూమి , చైతన్యవంతమైన సంస్కృతి అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రముఖ నాయకులు ఈరోజు నామినేషన్లు దాఖలు చేశారు.

3. భారతదేశాన్ని బలహీన పరచాలని కోరుకునే శక్తులను ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని బీజేపీ అధ్యక్షుడు జెపి నడ్డా ఆరోపించారు.

4. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల మహిళల క్రికెట్ 3వ వన్డే మ్యాచ్ లో భారత్, ఐర్లాండ్‌ను 304 పరుగుల తేడాతో ఓడించి, సిరీస్‌ను కైవసం చేసుకుంది.

**EVE PM- MUMBAI VISIT**

భారతదేశం అంటే చైతన్యవంతమైన భూమి , చైతన్యవంతమైన సంస్కృతి అని ప్రధా నమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు నవీ ముంబయిలోని ఖార్ ఘర్ లో ఇస్కాన్ ప్రాజెక్ట్ అయిన శ్రీ శ్రీ రాధా మదన్‌మోహన్‌జీ ఆలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి... భారతదేశాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని , మానవాళికి సేవ చేయాలనే స్ఫూర్తి మన ఆధ్యాత్మిక సంస్కృతికి పునాది అన్నారు. ఈ స్ఫూర్తికి అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్, హర్ ఘర్ జల్, ఉజ్వల యోజన వంటి సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. తొమ్మిది ఎకరాలలో

విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ లో అనేక దేవతలతో కూడిన ఆలయం , వేద విద్యా కేంద్రం , ప్రతిపాదిత మ్యూజియంలు, ఆడిటోరియం, హీలింగ్ సెంటర్ మొదలైనవి ఉన్నాయి.

**NSD**

**DAY DELHI ELECTIONS-NOMINATIONS**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రముఖ నాయకులు ఈరోజు నామినేషన్లు దాఖలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, బిజెపి నాయకుడు పర్వేశ్ వర్మ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఢిల్లీ బిజెపి మాజీ అధ్యక్షుడు సతీష్ ఉపాధ్యాయ్ కూడా మాలవ్య నగర్ స్థానం నుండి నామినేషన్ దాఖలు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి రమేష్ బిధురి కూడా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన తర్వాత మీడియాతో మాట్లాడు తూ కేజ్రీవాల్... గత 10 సంవత్సరాలుగా తాము చేసిన పని ఆధారంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని అన్నారు. బిజెపికి దేశ రాజధాని పట్ల ఎలాంటి దార్శనికత లేదని కేజ్రీవాల్ ఆరోపించారు. బిజెపి అభ్యర్థి పర్వేశ్ వర్మ - న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

**DELHI POLL SEIZURE**

ఢిల్లీ శాసనసభ ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు ఢిల్లీ పోలీసులు 180 కేసులు నమోదు చేశారు. దాదాపు 123 లైసెన్స్ లేని ఆయుధాలు , 92 కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 12 కోట్ల రూపాయలకు పైగా విలువైన 59 కిలోల మాదక ద్రవ్యాలు , కోటి రూపాయలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఢిల్లీలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికలను నిర్వహించేందుకు, అక్రమ ఆయుధాలు, మద్యం స్మగ్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి, అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచడంతో పాటు అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకుం టున్నట్లు పోలీసులు తెలిపారు. ఢిల్లీలో ఫిబ్రవరి 5న పోలింగ్, 8వ తేదిన ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల

సంఘం ప్రకటించింది.

**NSD**

**MAHAKUMBH - FOREIGN DELEGATION**

ఉత్తర ప్రదేశ్ లోని, ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభ మేళా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. 10 దేశాల నుండి 21 మంది సభ్యుల ప్రతినిధి బృందం రేపు సంగమంలో పవిత్ర స్నానం చేస్తుంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆహ్వానించిన ఈ ప్రతినిధి బృందం ఈరోజు భారత్ చేరుకుంటుంది. ప్రతినిధి బృందానికి అరయిల్ లోని టెంట్ సిటీలో బస కోసం ఏర్పాట్లు చేశారు. రేపు, అంతర్జాతీయ ప్రతినిధి బృందం త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేసి హెలికాప్టర్ ద్వారా మహాకుంభ ప్రాంతా న్ని వీక్షిస్తుంది . ఈ అంతర్జాతీయ ప్రతినిధి బృందంలో ఫిజి , ఫిన్లాండ్, గయానా, మలేషియా, మారిషస్, సింగపూర్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ట్రినిడాడ్, టొబాగో , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల ప్రతినిధులు ఉన్నారు.

**NSD**

**REV NADDA - RAHUL**

భారతదేశాన్ని బలహీన పరచాలని కోరుకునే శక్తులను ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ఆరోపించారు. తాను - బిజెపి, ఆర్ఎస్ఎస్, భారత్ తో పోరాడుతున్నానని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై నడ్డా అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దురాశతో దేశ సమగ్రతపై రాజీ పడడమే కాకుండా ప్రజల నమ్మకాన్ని వమ్ము చే స్తోందని నడ్డా ఆరోపించారు. దేశ ప్రజలు తెలివైన వారని, రాహుల్ గాంధీని, ఆయన సిద్ధాంతాలను ఎప్పుడూ తిరస్కరిస్తారని అన్నారు. బిజెపి అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండించారు. ఆయన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని ఆరోపించారు.

**NSD**

**ADD - IMD-WEATHER**

పశ్చిమ ఉత్తరప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. పంజాబ్ , హర్యానా, బీహార్, జార్ఖండ్, ఒడిశా, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్ , సిక్కిం, దేశంలోని ఈశాన్య ప్రాంతాలలో రాబోయే 2 రోజుల్లో రాత్రి , ఉదయం సమయా ల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉంద ని పేర్కొంది . అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు మంచు కురిసే అవకాశం ఉంటుందని పేర్కొంది. మధ్య భారతదేశం, మహారాష్ట్రలో రాబోయే 3 రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉంది.

**NSD**

**SHAH:**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రేపు ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్, అహ్మదాబాద్ విమానాశ్రయాలలో 'ఫాస్ట్ ట్రాక్ ఇమ్మిగ్రేషన్ – విశ్వసనీయ ప్రయాణ కార్యక్రమం' ను ప్రారంభించనున్నారు. ఇందువల్ల ప్రయాణికులకు ప్రపంచ స్థాయి ఇమ్మిగ్రేషన్ సౌకర్యాలు లభిస్తాయి. అంతర్జాతీయ ప్రయాణాన్ని సజావుగా, సురక్షితంగా సాగించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

**NSD**

**REV WOMENS CRICKET**

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల మహిళల క్రికెట్ సిరీస్‌లోని చివరి, 3వ వన్డే మ్యాచ్ లో భారత్, ఐర్లాండ్‌ను 304 పరుగుల తేడాతో ఓడించి , 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు, భారత మహిళల జట్టు 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 435 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది . భారత ఓపెనర్లు స్మృతి మంధాన , ప్రతికా రావల్ ఇద్దరూ సెంచరీలు చేశారు. రావల్ 129 బంతుల్లో 154 పరుగులు చేసి తొలి వన్డే సెంచరీని నమోదు చేయగా, మంధాన కేవలం 80 బంతుల్లో 135 పరుగులతో తన 10వ సెంచరీని నమోదు

చేసింది. ఈ జోడి 26.4 ఓవర్లలో 231 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. రిచా ఘోష్ 42 బంతుల్లో 59 పరుగులు చేసి తన వంతు సహకారం అందించింది. ఐర్లాండ్ తరఫున ఓర్లా ప్రెండర్ గాస్ట్ రెండు వికెట్లు పడగొట్టింది. తొలి రెండు మ్యాచ్‌లను భారత్ ఇప్పటికే గెలిచింది.

**NSD**

**MAHA ACCIDENT**

ముంబై-నాసిక్ జాతీయ రహదారిపై షాహాపూర్ వద్ద ఈ తెల్లవారుజామున లగ్జరీ బస్సు , కంటైనర్ ట్రక్కు , టెంపో తో సహా మూడు వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు ప్రయాణికులు మరణించారు, 14 మంది గాయపడ్డారు. గాయపడిన డ్రైవర్‌తో పాటు ఇతర ప్రయాణికులను షాహాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోంది.

**NSD**

**APPOINTED:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజోయ్ పాల్‌ను నియమించారు. జస్టిస్ పాల్ ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయిన జస్టిస్ అలోక్ ఆరాధే స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.

**PN**

**GAURAV :: HC EP-I 15.01.2025**

**EVE PM- MUMBAI VISIT**

Prime Minister Narendra Modi today said that India is a vibrant land and a vibrant culture. He added that the consciousness of our culture is spirituality. He further said that if one wants to understand India they have to first assimilate spirituality. The Prime Minister was speaking after inaugurating the Sri Sri Radha Madanmohanji Temple, an ISKCON project in Kharghar, Navi Mumbai. He said that the foundation of our spiritual culture is the spirit of service to humanity. He added that in line with this spirit, the

Central Government has implemented social welfare schemes like Ayushman Bharat, Har Ghar Jal and Ujjwala Yojana. The project, spread over nine acres, includes a temple with several deities, a Vedic education centre, proposed museums and auditorium, healing center, among others.
<><>**C PRARTHNA, MUMBAI, MAIL, 1732 HRS**

**SB DP-I 15.01.2025**
**DAY DELHI ELECTIONS-NOMINATIONS**

As the nomination process is picking up pace for Delhi assembly polls, prominent leaders in the fray are filing nomination today for the upcoming elections. Aam Aadmi Party Chief Arvind Kejriwal and BJP Leader Parvesh Verma filed nomination papers from the New Delhi Assembly constituency. Former Delhi BJP Chief, Satish Upadhyay also filed nomination from the Malaviya Nagar seat. BJP candidate Ramesh Bidhuri also filed his nomination from the Kalkaji assembly constituency who is contesting against the Delhi CM Atishi. Talking to the media after filing nomination paper, Mr Kejriwal said that Aam Aadmi Party is contesting the election on the work done in the last 10 years. He also accused that BJP has no vision for the national capital. BJP candidate Parvesh Verma expressed confidence that he is going to win the New Delhi Assembly seat.

**SAKLEN/1412 HRS**

**GAURAV EP-I 15.01.2025**
**DELHI POLL SEIZURE**

Delhi Police has registered 180 cases for violating the model code of conduct since the Delhi Assembly Elections were announced. Nearly 123 unlicensed arms and 92 cartridges have been seized. The police said drugs weighing over 59 kilograms, worth more than 12 crore rupees, and cash amounting to over one crore were seized during this period. It added that over seven thousand four hundred and fifty-four persons were arrested under provisions of preventive action and the Excise Act. The police said that to ensure free, fair, and peaceful elections in Delhi, it has taken several measures, including increased vigilance at inter-state border checkpoints and a crackdown on illegal activities, with special emphasis on curbing illegal arms and liquor smuggling. It is also ensuring effective and strict implementation of the Election Commission’s guidelines and is adopting a zero-tolerance approach towards any violation of the model code of conduct. On 7th

January, the poll body announced that polling in Delhi would take place on the 5th of February, and counting would be done on the 8th of the next month.

**SAKLEN/1625 HRS**

**GAURAV :: KAVITA EP-I 15.01.2025**

**MAHAKUMBH - FOREIGN DELEGATION**

The grand and divine Mahakumbh is capturing global attention. As part of this, a 21-member delegation from 10 countries will take a holy dip at the Sangam tomorrow. The delegation, invited by the Ministry of External Affairs, is arriving today. Arrangements for the delegation's stay have been made at the Tent City in Arail. Today, the delegation will also tour the Mahakumbh Mela area. A heritage walk will allow members to explore the cultural and historical heritage of Prayagraj. Tomorrow, the international delegation will take a holy dip at Triveni Sangam and enjoy an aerial view of the Mahakumbh area by helicopter. The international delegation includes representatives from Fiji, Finland, Guyana, Malaysia, Mauritius, Singapore, South Africa, Sri Lanka, Trinidad and Tobago, and the United Arab Emirates.

**<>ANUPAM/ANAND/PRAYAGRAJ/MAIL/1516 HRS**

**GAURAV EP-I 15.01.2025**

**REV NADDA - RAHUL**

BJP President and Union Health Minister Jagat Prakash Nadda today alleged that Congress has a history of encouraging all those forces who want a weak India. Mr. Nadda objected to the alleged remarks made by Senior Congress leader Rahul Gandhi that he is fighting with the BJP, RSS, and the Indian state. Mr. Nadda alleged that Congress's greed for power meant compromising the nation's integrity and betraying the trust of the people. He said the people of the country are wise, and they will always reject Mr. Rahul Gandhi and his ideology.

**BJP spokesperson Gaurav Bhatia also attacked Mr. Gandhi over his comments. The BJP leader alleged that his comments are irresponsible.**

**(Byte - Gaurav Bhatia)**

**BYTE- https://x.com/PTI_News/status/1879456917170598031**

**Earlier, Mr Gandhi has made this alleged remarks during the inauguration of party new Headquarter building in New Delhi.**

**<><>DIPENDRA/1735 HRS**

**SB DP-I 15-01-2025**

**ADD - IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied by lightning at isolated places over West Uttar Pradesh, West Rajasthan, and Madhya Pradesh today. According to IMD, Punjab, Haryana, Bihar, Jharkhand, Odisha, Sub-Himalayan West Bengal, Sikkim, and northeastern regions of the country are likely to experience dense fog conditions in the night and morning hours during the next 2 days. The weather office has also predicted ground frost conditions in isolated pockets of Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, and Tripura today. Minimum temperatures over Central India and Maharashtra are likely to rise by 2 to 3 degrees Celsius during the next 3 days. Meanwhile, the visibility in the national capital had dropped to zero metres this morning as thick layers of fog engulfed the city.

**<><><>PRIYA/1351HRS**

**SB DP-I 15.01.2025**

**SHAH-IMMIGRATION**

Union Home Minister Amit Shah will inaugurate the 'Fast Track Immigration - Trusted Traveller Programme' at Mumbai, Chennai, Kolkata, Bangalore, Hyderabad, Cochin and Ahmedabad airports tomorrow. This will provide world-class immigration facilities to travellers, making international travel seamless and secure. According to the Home Ministry, applicants are required to complete online registration by filling in their details and uploading the required documents on the portal ftittp.mha.gov.in to enrol in this programme. The biometric data of registered applicants will be captured either at the Foreigners Regional Registration Office or while passing through the airport.

**<><><>Bhupendra/1310 HRS**

**GAURAV EP-II 15.01.2025**

**REV WOMENS CRICKET**

In Women's Cricket, India today registered its largest-ever win by 304 runs defeating Ireland in the 3rd ODI of the three-match series in Rajkot, Gujarat. India clinched the series 3-nil. Hosts posted a huge target of 436

runs. Chasing the target, Ireland were all out in 31.4 overs scoring 131 runs.

Earlier, the Women in Blue created history by scoring a massive 435 runs for the loss of Five wickets in their 50 overs, their highest-ever ODI total. This is also the fourth-highest total in the history of Women's cricket. Both the Indian openers, Smriti Mandhana and Pratika Rawal, scored centuries. Rawal smashed her maiden ODI hundred, scoring 154 runs off 129 balls. Mandhana notched up her 10th ton with 135 runs off just 80 balls scoring India's fastest ODI century in women's cricket. The pair also put on an impressive 231-run partnership in just 26.4 overs. Richa Ghosh contributed 59 runs in 42 balls. For Ireland, Orla Prendergast took two wickets.

**<><> SANJIO/NET/1752 HRS**

**GAURAV :: HC EP-I 15.01.2025**

**MAHA ACCIDENT**

Three passengers were killed, and 14 others were injured after three vehicles, including a luxury bus, a container truck, and a tempo, collided early this morning at Shahapur on the Mumbai-Nashik Highway. The injured, including the driver and other passengers, were rushed to the primary healthcare center in Shahapur, where they are currently receiving treatment. Further investigations into the incident are underway.

<><>**PRARTHANA C, SHAILAJA TIWALE, MUMBAI, MAIL, 1622 HRS**